ధనుంజయరావు వద్దనుకుంటూనే మ మీదనుంచి నిటారుగా కూర్చుని కిటి నుంచి క్రింద రోడ్డుకి అటువైపు మఱ్ఱి క్రిందకు చూశాడు. బ్రహ్మరాక్షసి విరబోసుకుని కూర్చున్నట్లుంది మఱ్ఱి దానిక్రింద మాసిపోయి మకిలి మకిలిగా గోనెపట్టా చుట్టుకుని ముసురుతున్న ఈ దోమల్ని తోలుకోలేక నిస్సహాయంగా పంగా గడియకో-అరగడియకో వచ్చేచా కౌగిలించుకోటానికి సిద్ధంగావున్న దిక్కు మాలిన గజ్జికుక్కలాంటి మనిషొకడు శరీరాన్ని తూట్లుతూట్లు చేసి పడైగా మిగి ఆకారంతో కుళ్ళిపోయిన మాంసం ముద్ద పడుకునివున్నాడు. చీటికీ మాటికి దగ్గ రాబోయే వూరకుక్కని లేని సత్తువ తె కుని అదిలిస్తున్నాడు అలా అదిలించటా శక్తి లేకపోయినప్పుడు చెడిపోయిన శరీ మీద వూరే రసిని ఆ వూరకుక్క తుంటే నిస్సహాయంగా చూస్తూ వు పోతున్నాడు.

ధనుంజయరావుకి ఎవరో కడుపులో చే పెట్టి పేగులు కదిపినట్లయ్యింది. అలా పించినప్పుడు తల గిర్రున తిరిగి భళ వాంతవుతుందా అనిపించింది. బాధగా క మూసుకుని కణతలు రాసుకుంటూ కూ న్నాడు.

టేబిల్ మీదవున్న ఖరీదైన గోల్డ్ మంచి సిగరెట్టు తీసుకుని మ్యూజిక లైటర్‌తో వెలిగించుకున్నాడు. ఆ లైట కాంతి అతని చేతి వేలివుంగరం పైను కెంపుమీద పడి మెరిసింది. ఆ మెరుపు అత ఒకప్పుడు అదే పనిగా మెచ్చుకున్న ప్రియు రాలి పెదవి రంగులా వుంది ఆమె నుద మీద కుంకుమలా వుంది. ఆమె చేతిగోళ వేసుకున్న పాలిష్‌లా వుంది. అదిప్పు ఆ చెట్టుక్రింద పీనుగులా పడున్నవాడి తినే చేతివేళ్ళ చివర్న ఎఱ్ఱగా కనిపిస్తు మాంసంలా కూడా వుంది.

ధనుంజయరావుకి సిగరెట్టు కాల్చాల పించలేదు. ఏష్‌ట్రేలోకి విసిరేశాడు. అతని చాలా అశాంతిగా వుంది అతని చుట్టూ కోటి సూపర్‌సానిక్ విమానాలు గిర్రు ఎగురుతున్నట్లు అనిపిస్తోంది. వేయిమం ఆడవాళ్ళు ఒక్కచోట చేరి ఘొల్లుమని ఏ స్తోన్నట్లుంది.

"ఫాన్‌వేసుకుంటే బాగుండును!"

ధనుంజయరావు ఫాన్‌వైపు చూశాడ





ఫుల్ స్పీడులో తిరుగుతోందది పైన .... అతని తల్లో ఆలోచనల్లా. అతను చిన్న ప్పుడు ఎక్కిన రంగులరాట్నంలా. అతను పెద్దయ్యాక మంజులతో ఎగ్జిబిషన్‌లో ఎక్కిన జయింట్ వీల్ లాగ.

కళ్ళు మూసుకున్నాడు ధనుంజయరావు. లక్షలకొలది కుక్కలు ఎంగిలాకును పీకేస్తు న్నట్లు ఆ దిక్కుమాలిన వాడి శరీరాన్ని చింపిరి చింపిరి చేసేస్తూ కండకు కండ-మాంసానికి మాంసం వేరుచేసి తినేస్తున్నట్లు దృశ్యం ఒకటి కళ్ళముందు మెదిలింది.

ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు ధనుంజయ రావు. అతను నిలువెల్లా వణికిపోయాడు ఐస్ ముక్కల మధ్య వుంచినట్లు.

కిటికీలోంచి బయట చూశాడు. మఱ్ఱిచెట్టు గాలికి ఇటూ అటూ ఊగుతోంది. బ్రహ్మ రాక్షసి చేతులూపుతూ తనని కూడా దగ్గరకు రమ్మనమని పిలుస్తున్నట్లు అనిపించి మరింత వణికిపోయాడు ధనుంజయరావు.

ఆ ముష్టాడిలో కదలికలేదు. (అలా చెట్టు క్రింద పడున్నవాడు తప్పకుండా ముష్టాడే అయ్యుంటాడని ధనుంజయరావు గట్టి నమ్మకం) చచ్చిన గొడ్డుశరీరానికీ - వాడికి తేడా లేదనిపించేలా వుంది. ఆ చెట్టు వెనుక పడిపోయిన గోడ తాలూకు ఇటుకలు శ్మశా నంలో సమాధుల్లా వున్నాయి. వాటిముందు చెట్టుక్రిందవున్న ఆ దౌర్భాగ్యుడు తగుల బెట్టటానికి సిద్ధంగావుంచిన శవంలా వున్నాడు. ఈగలు పీకుతుంటే బాధగా కదిలి చేతిని అతి ప్రయాసమీద పైకెత్తి తోలుకోటానికి ప్రయ త్నించి విఫలుడయ్యాడు. వాడలా చేయెత్తు తున్నప్పుడు వంద టన్నుల రాయిని ఒక్కడు




కదపటానికి ప్రయత్నించినట్లుంది.

ధనుంజయరావు దిండుపై తల వాల్చాడు. మెత్తని ఆ దిండు....ఖరీదైన ఫోమ్‌తో తయారు చేసిన ఆ దిండు....అమెరికా నుంచి జస్సీ వస్తూ కానుకగా తెచ్చిచ్చిన దిండు....కఠినంగా....కరుకుగా....వుక్కుతో తయారు చేసినట్లుంది. అదే అంతక్రుముందయితే హైద్రాబాద్ మెహందీలో రజియా వొడిలో నునుపుగా....మెత్తమెత్తగా హాయిగా తల పెట్టుకున్నంట్లుండేది.

ధనుంజయరావుకి మళ్ళీ కిటికీలోంచి బయటకు చూడాలనిపించింది. చిన్నప్పుడు పక్కింటి దంపతుల శృంగారాన్ని దొంగ తనంగా చూడాలనిపించినట్లు. అయినా అతి ప్రయత్నం మీద ఆ దృష్టిని మరల్చు కున్నాడు.

ప్రక్కనే టీపాయ్‌మీద నున్న ఇంగ్లీషు నవలని చేతిలోకి తీసుకున్నాడు.

ఒకటి....రెండు....మూడు కథ బాగానే సాగుతోంది. ధనుంజయరావు చెట్టు క్రింద మనిషిని గూర్చి పూర్తిగా మర్చిపోయాడు. హీరో హీరోయిన్‌ని కసితీరా ముద్దు పెట్టు కుంటున్న సన్నివేశం చదువుతూంటే .... పెద్ద పెద్ద రొమ్ములతో ప్రబంధనాయికిలా.. అచ్చమైన హాలీవుడ్ స్టార్‌లా వుండే మీనా క్షిని అరకులోయ గెస్ట్‌హౌస్‌లో బిగితీరా చేతుల్లో బంధించి పెదవులు గాటు పడేలా రక్తం చిందేలా ముద్దు పెట్టు కుంటున్న విషయం గుర్తుకు వచ్చింది ధనుంజయ రావుకి....

రక్తం....రక్తం ధనుంజయరావు ధ్యాస పుస్తకం మీదనుంచి చెదిరిపోయింది.

ముష్టాడిమీదకు....ఆ దిక్కుమాలిన వాడి మీదకు మళ్ళిపోయింది.

పుస్తకం మూసి టీపాయ్‌మీద పెట్టేశాడు ధనుంజయరావు. కాదు....కాదు....కూడదు.. కూడదు....అనుకుంటూనే కిటికీవైపు తల తిప్పాడు. మెల్లగా తలెత్తి అవతలకు ఆచెట్టు క్రిందకు చూశాడు.

వాడి చుట్టూరా తెల్ల తెల్ల పది పైసల బిళ్ళలూ అయిదుపైసల బిళ్ళలూ పది మెరుస్తూ వున్నాయి. అవి బాక్టీరియా క్రిముల్లా .... తెల్ల గొంగళిపురుగుల్లా వున్నాయి. వాడు దీనంగా....దిగులుగా ఆ డబ్బులవైపు చూసి కళ్ళు మూసుకున్నాడు. ఆ క్షణంసేపు వాడు చూసిన ఆ చూపు ఆ నాణేలు కాస్త అన్నం మెతుకులై నోటికందితే ఎంత బాగుండునూ అన్నట్లు చూస్తోన్నట్లు అనిపించింది. ధనుం జయరావుకి అతనికి అంతకు ముందు తను తాగిన యాపిల్ జూస్ గరళమై ప్రాణాలు లాగేస్తున్నట్లు అనిపించింది.

మెల్లగా చేయి చాచి గోడకున్న కాలింగ్ బజర్ నొక్కాడు. నిముషం తర్వాత బట్లర్ వచ్చాడు.

"నాలుగు బ్రెడ్ స్లైసెస్...జామ్, బటర్ రాసి తీసురా" అని చెప్పాడు.

వాడు మాట్లాడకుండా వెళ్ళిపోయాడు.

గదిగుమ్మం అవతలనుంచే -

అందుకు వాణ్ని గన్ తీసుకుని షూట్ చేసెయ్యాలనిపించింది. తను యాపిల్ పళ్ళు కోసుకునే కత్తితో వాడి తల నరికేయ్యాలని పించింది.

బ్రెడ్ స్లైసెస్ తెల్లటి పింగాణీ ప్లేట్లో తెచ్చి నిలబడ్డాడు బట్లర్. అంతకు ముందులా గేగరవ కపతలే.

"అవా చెట్టుక్రింద ముష్టాడికిచ్చిరా...." ధనుంజయరావు అన్నాడు మెల్లగా. వాడు ధనుంజయరావుని పిచ్చివాణ్ణి చూసినట్లు చూశాడు. వింతైన పురుగుని చూసినట్లు చూశాడు.

"నిన్నే....అదా ముష్టాడికిచ్చిరా!" గట్టిగా అన్నాడు.

బట్లర్ అక్కణ్నుంచి కదిలాడు. కదిలి వెళుతూ జాలిగా నవ్వుకుంటూ వెళ్ళాడు. ధనుంజయరావు కిటికీలోంచి చూస్తున్నాడు. బట్లర్ ప్లేటుని దూరంనుంచే ముష్టాడివైపు విసిరాడు. బ్రెడ్ స్లైసెస్ ముష్టాడి మొహం దగ్గర పడ్డాయి....పింగాణీప్లేట్ ముక్కలై విరిగిపోయింది. ఆ విరిగిన ముక్కలు తన పట్ల ఆ బట్లర్‌కివున్న అవిధేయతని సూచిం చాయి ధనుంజయరావుకి.


"రోగ్...." అనుకున్నాడు ధనుంజయ రావు.

ఐదు నిమిషాలు గడిచాయి....పది నిము షాలు గడిచాయి...వాడిప్రక్కన బ్రెడ్ స్లైసెస్ అలాగే పడివున్నాయి. వాడికి వాటినితీసి నోట్లో పెట్టుకొనే ఓపికకూడా లేనట్లుంది.

తను చేసింది నిష్ప్రయోజనం అనిపిం చింది. చేయి కాలింగ్ బజర్‌వైపు వెళ్ళ బోయింది. బట్లర్‌ని పిలిచి వాటి నా ముష్టాడి నోటికి అందించి రమ్మని చెపుదామని అతని వుద్దేశ్యం. అయితే అంతకుముందు వాడు చూసిన చూపూ....ఆ వాడు నవ్విన నవ్వు గుర్తుకొచ్చాయి. వాటిలో వాడికి తనపట్ల వున్న నిర్లక్ష్యం కనిపించింది. ధనుంజయ రావు చేయి వెనక్కు తీసేసుకున్నాడు.

పావుగంట గడిచింది. ధనుంజయరావు ఆ ముష్టాడి గురించి మర్చిపోవడానికి ప్రయ త్నిస్తోన్నాడు అందుకోసం అందమయిన బెంగుళూర్ లాల్‌బాగ్ గార్డన్సుని గుర్తుకు తెచ్చుకుంటున్నాడు. అప్పుడెప్పుడో మహా బలిపురం సిల్వర్ సాండ్స్‌లో స్విమ్మింగ్ డ్రస్‌లో పచ్చగా మెరిసిపోతూ కనిపించిన రష్యన్ లేడీని తలుచుకుంటున్నాడు .... ఆమె నీలిరంగు కళ్ళనీ .... ఆమె ఎత్తయిన రొమ్ముల్నీ....నున్నటి పిక్కల్నీ....

అయినా ధనుంజయరావు ఆలోచనలు తనచుట్టూ తను తిరిగే భూగోళంలా ముష్టాడి మీదకు వచ్చి నిలుస్తోంది....నిల్చింది.



చీకట్లు ముసురుతున్నాయి. నౌకరు వచ్చి రూములో లైటు వేసి వెళ్ళాడు. ధనుంజయరావు పక్కనే షెల్ఫ్‌లో వున్న రేడియో ఆన్ చేశాడు. ఫారెన్ మ్యూజిక్.... మొదట చిన్నగా.... అదో రకం రిధమ్‌లో మొదలై మ్యూజిక్ రాను రాను దద్దరిల్లే డ్రమ్ శబ్దంతో.... క్లారినేట్ల రొదతో .... గందరగోళంగా .... గుబులుగుబులుగా .... భయభయంగా.... లక్షలకొలదీ రోడ్డురోలర్లు ఒకదాని వెనుక ఒకటి వెళ్తోన్నట్లు అనిపించసాగింది. అంతే!....ధనుంజయరావు గబుక్కున ఆఫ్ చేసేశాడు.

ఆ పైన అంతా నిశ్శబ్దం. అప్పుడప్పుడు రోడ్డుమీద పోయే ఒకటి రెండు కార్ల... లారీల రొద....ఆ తరువాత అడపా తడప ముష్టాడు బాధతో మూలిగే మూలుగు....ఆ శబ్దాలు వినిపిస్తున్నాయి.

ధనుంజయరావుకి నిద్రరావటం లేదు... నిద్ర పోదామన్నాకూడా నిద్ర రావటం లేదు రాని నిద్రకోసం ధనుంజయరావు చాలా శ్రమపడుతున్నాడు .... చాలా ప్రయాసపడుతున్నాడు. అటుదొర్లి.... యిటుదొర్లి ... అయినా కళ్ళు మూతలుపడటం లేదు.

నౌకరు పాలుతెచ్చి టీపాయ్‌మీద పెట్టి వెళ్ళిపోయాడు. ఐతే ఆ పాలు త్రాగ బుద్ధవ్వలేదు ధనుంజయరావుకి. ఆ పాలు ఆ ముష్టివాడి వంటిమీద పుళ్ళనుంచి కారుతున్న రసిలా అనిపించాయి అతనికి. దాంతో కడుపులో దేవినట్లయ్యి పాలమీదనుంచి దృష్టి తప్పించేశాడు. గడియారం పదిగంటలు కొట్టింది నౌకరు వచ్చి పెద్దలైటు తీసేసి చిన్నలైటు వేశాడు. ఆ పైన పన్నెండు గంటలవరకూ గడియారం కొట్టే గంటలు లెక్కపెడుతూనే వున్నాడు ధనుంజయరావు.

పన్నెండు తర్వాత షెల్ఫ్‌లోంచి నిద్ర మాత్రలు బాటిల్ తీసి రెండు నోట్లో వేసుకున్నాడు. ఆపైన ధనుంజయరావుకి మెల్లగా కళ్ళు మూతలు పడసాగాయి.

కిటికీలోంచి రివ్వుమని చలిగాలి వీస్తోంది. దానికి తోడు పైన ఫేన్ కూడా చాలా వేగంగా తిరుగుతోంది. ధనుంజయరావు వులెన్ బ్లాంకెట్ తీసి గుండెలవరకూ కప్పుకున్నాడు. అలా కప్పుకుంటున్న అతనికి అవతల చెట్టు క్రింద గోనెపట్టా చుట్టుకుని పడుకున్న ముష్టాడు గుర్తుకు వచ్చాడు....తన మేడ మెట్లక్రింద ముడుచుకుని పడుకునే గజ్జి కుక్కపిల్లకూడా గుర్తుకు వచ్చింది.

తలెత్తి కిటికీలోంచి బయటకు చూసేందుకు ప్రయత్నించాడు ధనుంజయరావు. అవతల గాఢాంధకారం లోకాన్ని కావలి కాస్తోంది.

నాలుగు రోజులయ్యింది .... నాలుగు రోజుల్లో నాలుగులక్షల సార్లైనా ఆ ముష్టాడి కేసి....ఆ దిక్కుమాలిన వాడికేసి చూసుంటాడు ధనుంజయరావు. చూసి భయపడి వుంటాడు .... బాధపడివుంటాడు జాలిపడి వుంటాడు. అసహ్యించుకుని వుంటాడు.

అయితే అందువలన ఆ ముష్టాడికి ఒరిగేది ఏం లేదు. అది తెల్సు ధనుంజయరావుకి....అందుకు బదులుగా-

మనసులో కొండంత అశాంతి....అసహనం అంతులేని ఆవేదన పెరిగిపోతున్నాయి.

ఎలా?....ఎలా....ఎలా? అని కొన్నికోట్ల సార్లయినా అనుకుని వుంటాడు. అయినా సొల్యూషన్ దొరకలేదు.

ఎంత బండలెక్కకైనా ఇట్టే సొల్యూషన్ కనుక్కునేవాడు చిన్నప్పుడైతే. ఎంతమొండి దాన్నైనా యిట్టే లొంగదీసుకునే సొల్యూషన్ కనిపించేది పెద్దయ్యాక.. కాని ఆ చెట్టు క్రింద ముష్టాడి విషయంలోనే ఏం చేయాలో తోచటంలేదతనికి-

వాడికేదో ఒకటి చేయాలి ఏదో ఒకటి.. కాని ఏమిటది? ఏం చేయాలి? ధనుంజయరావుకి గదిమూల టెలిఫోన్ కపిపించి సొల్యూషన్ దొరినట్లయ్యింది. టెలిఫోన్ తీసి ఒక నెంబర్ డయల్ చేశాడు.

"గుడ్‌మాణింగ్....లోకల్ అసిస్టెన్స్."

అవతల సున్నితమైన స్వరం బదులు పలికెను.

"మేడమ్....ఇక్కడ మా ఇంటిముందు ఒక బెగ్గర్....ఒక లెప్పర్ చాలా రోజులుగా పడున్నాడు మేడమ్! .... చాలా పిటీబుల్ కండీషన్లో వున్నాడు పాపం....యా....వెరీ హారీబుల్ కండీషన్ .... అలాంటి వాళ్ళకు ఏవేవో హోమ్స్ వుంటాయిగా? ఆఁ....ఆఁ అలాంటి హోమ్స్‌కు దేనికైనా కనెక్ట్ చేస్తారా? యస్ మేడమ్....ఐ వాన్‌టు ఇన్‌ఫారమ్ దెమ్ ఎబౌట్ దట్ పూర్ ఫెలో...." ధనుంజయరావు అన్నాడు.

"సర్....కెన్ ఐ కనెక్ట్ యూ టు సమ్ బెగ్గర్ హోం!" అడిగిందా స్వరం.

"ఓ కే....ఓ కే....థాంక్యూ!"

ధనుంజయరావు బెగ్గర్ హోమ్‌ని కంటాక్ట్ చేశాడు. చచ్చిపోయిన బెగ్గరా?....బ్రతికున్న బెగ్గరా? చచ్చిపోయిన వాడైతే తమకి సంబంధం లేదట....బ్రతికున్న బెగ్గరైతే ఎవరైనా తీసుకొచ్చి అప్పచెప్పాలట....దానికూడా లక్ష గొడవలూ-గందరగోళాలూ-ధనుంజయరావుకి విసుగుపుట్టి ఫోన్ పెట్టేశాడు.

మళ్ళీ ఎక్స్ఛేంజ్‌కి రింగ్ చేశాడు.

"గుడ్‌మాణింగ్....లోకల్ అసిస్టెన్స్"

మళ్ళీ అదే కంఠం బదులు పలికింది.

"సీ మేడమ్....బెగ్గర్ హోమ్‌ని కాంటాక్ట్ చేశాను. దే టోల్డ్ మీ ఇటీజ్ నాట్ దేర్

డ్యూటీ....సో ఆర్ దేర్ ఎనీమోర్ సెస్ టూ కాంటాక్ట్?"

"యస్ సర్...ఐ విల్ గివ్ యూ క షన్ టూ సమ్ సర్వీస్ హోమ్!"

సర్వీస్ హోమ్‌కి కనెక్షన్ దొరికింది

"దిస్ సర్వీస్ హోమ్ ఈజ్ నాట్ ఫర్ బెగ్గర్స్....యూ ప్లీజ్ కంటాక్ట్ సమ్ వర్ ఆర్గనైజేషన్స్."

ధనుంజయరావుకి సర్వీస్ హోమ్ ంచి జవాబు వచ్చింది. బెగ్గర్స్‌కు కాక తే ఇంకెవరికి చేస్తారట సర్వీస్. ధను య రావుకి ఆవహ్యం వేసింది.

కాసేపు వూరుకున్నాడు. అతని సు ముష్టాడిమీదకు మళ్ళింది. కిటికీలోంచి అవ తలకు చూశాడు. నాలుగురోజుల తం పారేసిన బ్రెడ్ ప్లేన్ పెన్ చెడిపోయిన రు గుల్లా కనపడుతున్నాయి. ఊరే కా హోటల్‌కొచ్చి టిఫిన్ చేసినట్లు అతని ళ్ళ మీద ఊరే కపిపి వాకిపోతోంది. నిన్న త్రి కురిసిన వర్షంవలన అతను అటూ- టూ కదలిన కదలికకు బురద బురదగా డి బాడిగా తయారయ్యింది ఆ ప్రదేశం అ తా.

అతని కళ్ళు మూసుకుని వున్నా ు. అతని నోరు వగం తెరుచుకుని వుంది. ని చేతుల మీదా, వంటిమీదా, కాళ్ళమీదా న్న పుళ్ళు మరింత పెద్దవయ్యి సగం కుళ్ళి — సగం మాంసం ముద్దలుగానూ వేలాడు హ జుగుప్సాకరంగా వున్నాయి చూసేం ు. ధనుంజయరావుకి ఇంక చూడ బుద్ధవ్వ ు. కిటికీ దగ్గర్నుంచి తప్పుకున్నాడు. మళ్లీ న్ తీసి యిందాకటి నంబర్‌కి డయల్ చేశ ు.

"గుడ్ ఆఫ్టర్‌నూన్ సర్....ి జ్ లోకలసిస్టెన్స్" సమాధానం వచ్చి ది.

"మేడమ్ ఇందాకా రెండుసార్లు ఫోన్ చే నే బెగ్గర్ గురించి" ధనంజయరావు చెప్పా ు.

"యస్ సర్....వాట్ కెన్ ఐ డూ ర్ యూ!"

"సర్వీస్ హోమ్‌ని కూడా కంట క్ట్ చేశాను. అది వాళ్ళ డ్యూటీకాదట. మరి ''

ధనుంజయరావు మాట పూర్తి కాకుండ ే-

"సర్ ఐ విల్ కనెక్ట్ యూ సమ్ హ మ్ ఫర్ ఏజెడ్. యూ ప్లీజ్ అస్క్ దెమ్'' అ దా మ్మాయి.

అక్కడ కూడా అంతే. వాళ్లకీ సంబ ం లేదట. కాని__తను ఊరుకోకూడదు. గో ఒకటి చేయాలి. ఎవరినో ఒకరిని కంట క్ట్ చేసి ఆ ముష్టాడిని తీసుకునివెళ్లేలా చేయ ి. తను..తనా ముష్టాడిని చూడలేదు. మళ్లీ ఫోన్. మరేదో ఆర్గనైజేషన్‌కు మరేదో హాస్పిటల్‌కు యింకా ఎక్కడికో....ఎక్కడికో న్ని చోట్లనుంచీ-అన్ని వైపులనుంచీ ఒకే సమా ధానం. ఒకే మాట. అది మా డ్యూటీ కాదు- మాకు సంబంధం లేదు.

ధనుంజయరావుకి వాళ్లు కుతకుతలాడి పోతోంది. భగ్గుమని మండిపోతోంది. అది అగ్నిపర్వతంలా పేలిపోయేలా వుంది. పగిలి పోయేలా వుంది.

కళ్లు మూసుకున్నాడు ధనుంజయరావు. విశ్రాంతికోసం -మనశ్శాంతికోసం. నిదర లేదు. విశ్రాంతి దొరకలేదు. దొరకదు.

అలా చాలాసేపు వుండిపోయాడు. అలా రెండు మూడు గంటలు కూర్చుండిపోయాడు. వీధిలో కలకలం వినపడుతూంటే కిటికీవైపు తలతిప్పాడు అతను. రోడ్డుమీద పోయేజనం ఆగి ముష్టాడిని చూసి వెళ్తున్నారు. కొందరి కళ్ళల్లో సానుభూతి....కొందరి కళ్ళల్లో అస హ్యం..కొందరి కళ్ళల్లో భాషకందని భావాలు. వాడు పోయాడు....వాడు చచ్చిపోయాడు. ధనుంజయరావు గొణుకుతున్నట్లు అను కున్నాడు. అనుకుంటూ చూస్తున్నాడు. సాస్సే పటికి కార్పొరేషన్ వేన్ ఆగింది. దాంట్లోంచి వెట్టివాళ్ళు దిగారు. తాళ్ళతో కట్టారు వాడి శవాన్ని. చేతులతో తాకకుండా ఆ శవాన్ని లారీలో వేసుకున్నారు. లారీ వెళ్ళిపోయింది.

"ఆ డ్యూటీ మాత్రం వాళ్లదన్న మాట!'' ధనంజయరావు అనుకున్నాడు.

ఆ సాయంకాలం ధనంజయరావు ఇంగ్లీషు నవల్లో లవ్ సీక్వెన్స్ చదువుతూ రేడియోలో వచ్చే ఇంగ్లీషు మ్యూజిక్‌ని వింటూ ప్రక్కనే టీపాయ్‌మీద తెల్లటి పింగాణీ ప్లేటులో యాపిల్ ముక్కలు తింటున్నప్పుడు నౌకరు ఒకమ్మాయిని తీసుకొచ్చి గది గుమ్మం దగ్గర విడిచివెళ్లాడు.

"నమస్తే" అంటూ వచ్చిందమ్మాయి గదిలోకి.

ధనుంజయరావు ప్రశ్నార్థకంగా చూశాడా మ్మాయికేసి.

'నేను టెలిఫోన్స్ నుండి వస్తున్నాను. ప్రొద్దుట లోకల్ అసిస్టెన్స్ నుంచి మీకు నెంబర్స్ కనెక్ట్ చేసింది నేనే!....'చెప్పిందా మ్మాయి తనని తాను పరిచయం చేసు కుంటూ.

'ఓ హో' అన్నట్లు చూశాడు ధనుంజయ రావు.

'ఒక బెగ్గర్ కోసం మీరంత శ్రమ పడటం....అంత మానవతా దృక్పథం కన పరచటం....రియల్లీ ఐయామ్ వెరీ మచ్ ఇంప్రెస్డ్. మీలాంటి వాళ్ళు చాలా అరు దుగా వుంటారు. అందుకే మిమ్మల్ని చూసి పోదామని వచ్చాను' అభినందిస్తూ అందా మ్మాయి.

ధనుంజయరావు నవ్వాడు.

ఆ నవ్వు ఆమెకి ఒక అర్థాన్ని స్ఫురింప జేస్తే అతను వేరొకందుకు నవ్వాడు.

"ఇంతమాత్రానికేనా....ఇది మానవతా ధర్మం'' అన్నట్లు నవ్వాడతని ఆమె అను కుంటే -

''ఇది....ఇది....చేసింది వేరొకందుకు'' నవ్వాడతను.

ఆమె ఒక మాటు గదంతా కలయ చూసింది. ఆ గదిలో ఆ వాతావరణం చూస్తుంటే....అతనూ-ఇందాక తనని తీసు కొచ్చిన నౌకరూ తప్ప వేరే యెవరూ లేనట్లు అనిపించింది.

"మీకు....మీకు యెవరూ లేరా? .... మీరొక్కరేనా వుంటా?'' అనడిగింది ఆమె.

ధనుంజయరావు ఆమెవైపు మౌనంగా చూశాడు. అలా చూస్తూ మనసులో "ఎవరూ లేకేం... ఏమీ లేకేం అన్నీ ఉన్నాయి -

ఇల్లూ వాకిలీ-కార్లూ, నౌకర్లూ డబ్బూ - దస్కం..నన్నూ నా జబ్బునీ నిర్దాక్షిణ్యంగా వదిలేసిపోయిన అందమైన భార్య....అన్నీ వున్నాయి. అవును నాకు..నాకు వీటన్నింటితో బాటు అణువణువునా నా శరీరంలోకి పాకు తున్న కుష్టు అనే భయంకరమైన వ్యాధి కూడా వుంది.

ఆ వ్యాధితో ఆ చెట్టుక్రింద ముష్టాడిలా అయిపోతాననే భయమూ వుంది.

ఆ దిక్కుమాలినవాడు ప్రతీ క్షణం.. ప్రతీ నిముషం నా నీడలా కనపడి.. నా నీడలా అనిపించి భయపెడ్తున్నాడూ - బాధ పెడ్తున్నాడూ. అందుకనే వాడ్ని అక్క డ్నుంచి తప్పించటానికీ - ఆ భయాన్నించి తప్పించుకోటానికే అంత ప్రయత్నించాను.

అంతే కాని మానవత్వమూ కాదు-పాడు కాదు!'' అనుకున్నాడు.